www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 15 | మార్చి | 2026 | పేజీలు: 08

## పటిష్ట భద్రత నడుమ
# రేవంత్ పర్యటన

**సీఎం పర్యటనకు పోలీస్ బందోబస్తు**

**పర్యవేక్షించిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్**



**గద్వాల, అక్షిత ప్రతినిధి :** గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడి వివాహ మహోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు శనివారం గద్వాలలో పర్యటించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించడంలో ..మిగతా 2లో

# అలరించిన సహజ సౌందర్యం

**వన్యమృగ సంపద అపార జలపాతాలు**

**చెంచుల ఆర్థిక స్థితిపై గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆరా**

**రాష్ట్ర గవర్నర్‌కు నల్లమల్ల పెద్దపులి ఛాయాచిత్ర జ్ఞాపిక**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి :** నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులతో సమగ్రంగా ఆరా తీశారు. శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో ..మిగతా 2లో



## చెప్పిందే వేదం
# చేసిందే చట్టం

**కొంపల్లిలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు**

**చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలు**

**దూలపల్లి స్టీల్ సిటీ, న్యూ స్టీల్ సిటీలో ఆగని అక్రమ నిర్మాణాలు కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు**

**ఫిర్యాదులతో పైపై కూల్చివేత చేతులు దులుపుకున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**





**మేడ్చల్, అక్షిత బ్యూరో :** అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చెప్పిందే వేదం... చేసిందే చట్టంలా ఉంది. ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కన్నెత్తి చూడరు. ఉన్నతాధికారులకు కాసులను ఆశ చూపి టౌన్ ప్లానింగ్ అధికారులు దండుకుంటుండ్రు. కొంపల్లి సర్కిల్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ విభాగం ఉన్నతాధికారులు చివాట్లు ..మిగతా 2లో

# ఇల్లు ఆత్మగౌరవానికి ప్రతీక

**పేదింట గొప్ప సంబురం**

**కేశవపురం, రామోజీతండాలో ఇందిరమ్మ ఇళ్ళు ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్**





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ మండలం కేశవపురం, రామోజీ తండా గ్రామంలోని లబ్ధిదారుల పలు నూతన ఇందిరమ్మ ఇళ్ళను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో



# ప్రశాంతంగా పది పరీక్షలు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి పరీక్షలు ..మిగతా 2లో

## ప్రశాంతంగా పది పరీక్షలు



**మొదటి పేజీ తరువాయి...**

ప్రారంభమైనందున, పట్టణంలోని సోమవార్ పేట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు పరీక్షా గదులను తిరుగుతూ, పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని చూశారు. విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, లైటింగ్, త్రాగునీరు, తదితర మౌళిక సౌకర్యాలు కల్పించారో లేదో పరిశీలించారు. ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష కేంద్రంలో కేటాయించిన విద్యార్థుల సంఖ్య, హాజరైన విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, తదితర అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్ష రాసేలా పటిష్ట ఏర్పాట్లు కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా పరీక్షల ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని పటిష్ట ఏర్పాట్లు చేశామని వివరించారు. ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు కొనసాగుతున్నాయని, అన్ని పరీక్షలను పకడ్బందీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రం తనిఖీలో డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమ రేవంత్ పర్యటన



**మొదటి పేజీ తరువాయి...**

కీలక పాత్ర పోషించింది. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో ఉదయం నుంచే హెలిపాడ్ నుండి కళ్యాణ వేదిక వరకు ఉన్న మార్గమంతా పోలీసులు కట్టుదిట్టంగా భద్రతా బందోబస్తు ఏర్పాటు చేశారు. ముఖ్య కూడళ్ల వద్ద అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించడంతో పాటు, కాన్వాయ్ ప్రయాణించే మార్గాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చర్యలను సమర్థవంతంగా అమలు చేశారు. కార్యక్రమ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా గద్వాలకు చేరుకోగా, కలెక్టరేట్ సమీపంలోని హెలిపాడ్ వద్ద జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ , జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు మరియు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రిని ఘనంగా స్వాగతించారు. డీఐజీ పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన సమగ్ర పోలీస్ బందోబస్తు కారణంగా ముఖ్యమంత్రి పర్యటన ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా, ప్రశాంతంగా కొనసాగింది. పోలీస్ శాఖ సమన్వయంతో చేపట్టిన భద్రతా చర్యలు, పర్యటన విజయవంతంగా ముగియడంలో ప్రధాన పాత్ర పోషించాయి.

# చెప్పిందే వేదం చేసిందే చట్టం

**మొదటి పేజీ తరువాయి...**

పెడుతున్నా, టౌన్ ప్లానింగ్ విభాగం కుత్బుల్లాపూర్ జోన్ లో వరుస ఎసిబి దాడులు నిర్వహిస్తున్న అధికారుల తీరు మారలేదు అంటున్నారు ప్రజలు. కొంపల్లి జయభేరి పార్క్ లో 1500 గజాల్లో భారీ షెడ్డు, షెట్టర్స్,జయభరి పార్క్ శివాలయం దగ్గర అనుమతిలేని షెట్టర్స్, దూలపల్లి స్టీల్ సిటీ, న్యూ స్టీల్ సిటీ లో అనుమతి లేని భారీ షెడ్లు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అధికారుల అండతోనే అక్రమ నిర్మాణాలంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. కొంపల్లి సర్కిల్ కు ఇంచార్జ్ టౌన్ ప్లానింగ్ అధికారి ఉండడం వారంలో మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతుండడం వచ్చిన మూడు రోజులు సైతం ఫైల్స్ కు పరిమితం కింది స్థాయి సిబ్బంది చెప్పిందే వేదం, చేసిందే చట్టం అన్నట్లుగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.

**జయభేరి పార్క్ ప్రక్కన భారీగా కమర్షియల్ షెడ్లు..**

జయభేరి పార్క్ ప్రక్కన భారీగా కమర్షియల్ షెడ్లు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి 20 కి పైగా అనుమతిలేని షట్టర్స్, శివాలయం దగ్గర అనుమతి లేని షట్టర్స్, జయభేరి పార్క్ స్థలం కబ్జా చేసి భారీ బహుళ అంతస్తు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం పలు



అనుమానాలకు తావిస్తుంది, కాసులకు కక్కుర్తి పడుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తుండడంతోనే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదు.

**ఫిర్యాదులతో పైపై కూల్చివేతలు..**

దూలపల్లి స్టీల్ సిటీ,న్యూ స్టీల్ సిటీలో పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతుండడంతో పలు దిన పత్రికల్లో వార్త కథనాలు వెలువడడంతో పాటు, స్థానికుల నుండి ఫిర్యాదులు స్వీకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేశారు. ఒకే చోట ఆరు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా ఒక్క నిర్మాణాన్ని మాత్రమే పై పై కూల్చివేతల చేపట్టి వెనుతిరగడంతో విమర్శలు వినిపిస్తున్నాయి.

దూలపల్లి సేంట్ మార్టిన్ కాలేజి దగ్గర నిబంధనలకు విరుద్ధంగా రెండు భారీ షెడ్లు నిర్మిస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తుండడంతో స్థానికుల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం కొంపల్లి డిప్యూటీ కమీషనర్**

కొంపల్లి సర్కిల్ పరిధిలోని జయభేరి పార్క్, అపర్ణ, దూలపల్లి స్టీల్ సిటీ,న్యూ స్టీల్ సిటీ, సేంట్ మార్టిన్ కాలేజి దగ్గర జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కొంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ఎన్.కృషారెడ్డి ని వివరణ కోరగా న్యూ స్టీల్ సిటీ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చివేసామన్నారు. జయభేరి పార్క్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు తమ దృష్టిలో లెవను విచారణ చేస్తామన్నారు.అక్రమ నిర్మాణదారులకు సిబ్బంది సహకరిస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తప్పవన్నారు,అక్రమ నిర్మాణదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.



## అలరించిన సహజ సౌందర్యం





**మొదటి పేజీ తరువాయి...**

భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూరులోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల్ల అడవుల్లోని వివిధ చెంచు పెంటల్లో జీవిస్తున్న గిరిజనుల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, వారి సంస్కృతి గురించి స్థానిక అధికారులను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న చెంచు పెంటల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సోలార్ విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల వివరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు. అదేవిధంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలపై కూడా అధికారులు గవర్నర్‌కు సమగ్ర సమాచారం అందించారు. నల్లమల్ల అడవుల్లోని వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై కూడా జిల్లా అటవీ శాఖ అధికారులు గవర్నర్‌కు వివరించారు. అదే విధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వివరాలను జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రాం రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు అందజేశారు. నల్లమల్ల అరణ్య ప్రాంతంలోని సహజ సౌందర్యం, వన్యప్రాణి సంపదను ప్రతిబింబించేలా ఈ ఛాయాచిత్రం ఉండటంతో గవర్నర్ ప్రత్యేకంగా కలెక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అచ్చంపేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లు ఆత్మగౌరవానికి ప్రతీక





**మొదటి పేజీ తరువాయి...**

లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ప్రజా ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైనా రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామన్నారు.

అతిత్వరలో మిర్యాలగూడ పట్టణంలో 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. గత ప్రభుత్వంలో పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు.. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సులతో మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో, నిన్న జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వదించారని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ, మండల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# జిల్లాలో మూడు కేజీబీవీల ఎంపిక

### కేజీబీవీల్లో యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ పేద విద్యార్థులకు జేఈఈ, నీట్, లాసెట్ తదితర ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

### ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) "ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్" కార్యక్రమాన్ని అమలు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 కేజీబీవీలు ఉన్నాయి. ఈ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరుగుతోంది. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, వంటి కోర్సులు అందుబాటులో ఉండగా, సుమారు 6262 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులే. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో లభించే స్థాయి బోధనను ఈ విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతోంది.

ఈ నేపథ్యంలో బిజినపల్లి కేజీబీవీలో సిఎల్‌ఏటి, వెల్దండ కేజీబీవీలో నీట్, నాగర్ కర్నూల్ కేజీబీవీలో ఐఐటి/జేఈఈ శిక్షణ కోర్సులతో నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు కేజీబీవీలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ గా ఎంపిక చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జేఈఈ, నీట్, ఎప్సెట్, లాసెట్, అగ్రికల్చర్, సీఏ వంటి కోర్సులకు సంబంధించి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు.

ఎంపికైన కేజీబీవీల్లో ప్రత్యేకంగా కోర్సుల వారీగా శిక్షణ అందించనున్నారు. ఒక కేజీబీవీలో ఐఐటీ, జేఈఈ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వగా, మరో కేజీబీవీలో నీట్, ఎప్సెట్, అగ్రికల్చర్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఉంటుంది. మరో కేజీబీవీలో కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు సంబంధించి శిక్షణ అందించనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో ముందుకు వెళ్లేందుకు మరింతగా మార్గం సుగమం అవుతుంది. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయ సదుపాయం, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఎన్సీసీ, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి, ఆయా విషయాల్లో అనుభవం ఉన్న విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులను నియమించి బోధన అందించనుంది. విద్యార్థులు పూర్తి స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను అమలు చేయనున్నారు.

ఈ కార్యక్రమం కింద ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ప్రారంభమై ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. అనంతరం మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల్లో ప్రవేశం కల్పించనున్నారు.

ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను సమగ్రంగా అందించనున్నారు. విద్యార్థులు మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లకుండా నాగర్ కర్నూల్ జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి స్థాయికి చేరుకోవాలని అధికారులు సూచించారు.

**రాత పరీక్ష ద్వారా ఎంపిక**

ప్రభుత్వం జిల్లాలోని మూడు కేజీబీవీలను (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్)ఎంపిక చేసింది. వీటి లో జేఈఈ, నీట్, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు గాను విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాత పరీక్షల ద్వారా విద్యార్థు లను ఎంపిక చేయడం జరుగుతుంది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.



# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో సుమ

### మౌలిక వసతులు సక్రమంగా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు

### పరీక్షల నిర్వహణలో విద్యార్థుల సౌకర్యాలకు ఇబ్బందులు కలిగించవద్దు



**వరంగల్, అక్షిత బ్యూరో:** పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా శనివారం వరంగల్ నగరంలోని కరిమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆర్డీఓ సుమ తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. అలాగే శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి తనిఖీ చేశారు.

పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, ఇతర అవసరమైన సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే పరీక్షల నిర్వహణలో నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలి

### మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్



**ఆలేరు/ అక్షిత న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ శనివారం రోజున పరీక్ష పాడ్స్, పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని, భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలను బాగా రాసి, మంచి మార్కులను సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా, తమ బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలన్నారు. పుస్తకాలతో పాటు, సమాజాన్ని చదివి, మంచి పౌరులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయితేజ, నరేందర్, మహేష్ తదితరులు న్నారు.

# కోవ లక్ష్మి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### వాంకిడి మండలంలో బీజేపీకి గట్టి షాక్



**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అలుపెరగని కృషిని చూసి వాంకిడి మండలంలోని బీజేపీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పాటగూడ గ్రామ సర్పంచ్ శ్రీమతి సోయం శ్రీదేవి-సంజీవ్ ,ఉప సర్పంచ్ మెస్రం సీతారాం తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.వాంకిడి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు.ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారందరికీ గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ప్రజల పక్షాన నిలిచే నాయకత్వానికి ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. మన ఎమ్మెల్యే గారు చేసే అభివృద్ధి పనులు, కార్యకర్తల పట్ల ఆమె చూపే అభిమానమే నేడు ఈ చేరికలకు నిదర్శనం."

ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి.అహ్మద్,గుండి సర్పంచ్ జబరి రవీందర్ , గుండి ఉప సర్పంచ్ సంతోష్, వాంకిడి మాజీ సర్పంచ్ తుకారాం , సందీప్,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్,జబరి రాజు,లక్ష్మి నారాయణ, ఆడే లక్ష్మణ్, వినోద్, పొన్నాల నారాయణ,అహ్మద్, నిస్సార్,ఇతరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.

శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి



పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.

పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లల పెళ్ళిళ్ళకు భరోసా

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం షాద్ నగర్ పట్టణంలో ఎంపీడీఓ సమావేశం మందిరంలో షాద్ నగర్ మున్సిపలిటి చెందిన 20 లబ్ధిదారులకు రూ. 20 లక్షల22 వేల 320 రూపాయలు విలువ గల కళ్యాణలక్ష్మి, కొందుర్గ్ ,చౌదర్ గూడెం ,ఫరూఖ్ నగర్ మండలల కు చెందిన 140 మంది లబ్ధిదారులకు, మెత్తం 160 మంది ఒక్క కోటి 60 లక్షల 18 వేల 560 రూపాయలు గల చెక్కులను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ పథకాల ప్రయోజనం అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం భరోసానిస్తుందని సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, తహసిల్దార్ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు శ్రావణి ,కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్(అప్పి),పెంటయ్య,బచ్చలి నరేష్,దిలీప్, ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లేడు చౌదర్ గూడెం మండల పార్టీ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు..

## ప్రశాంత వాతావరణంలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం



**మందమర్రి, అక్షిత ప్రతినిధి :** పట్టణంలో పదోవ తరగతి వార్షిక పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఉదయం వేళల నుంచే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. పరీక్ష ప్రారంభానికి ముందు కేంద్రాల వద్ద విధులు నిర్వహించిన సిబ్బంది విద్యార్థుల హాల్ టికెట్లు, గుర్తింపు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం హాలుల్లోకి అనుమతించారు.పట్టణ పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, మొత్తం 289 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, కుర్చునే సౌకర్యం వంటి మౌలిక వసతులు సమృద్ధిగా కల్పించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు చేసి అనవసర గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఉపాధ్యాయులు సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు మానసిక ధైర్యం నింపుతూ సమయానికి కేంద్రాలకు తీసుకువచ్చారు. మొత్తం మీద మొదటి రోజు పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగియడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరు, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ వరకు జరగనున్న 10వ తరగతి వార్షిక పరీక్షల కొరకు జిల్లా వ్యాప్తంగా 38 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 6 వేల 948 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లతో పాటు ఇన్విజిలేటర్లతో కలిపి 620 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష సమయానికి అరగంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా అమలు చేయాలి

**బి. ఆంజనేయులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**



**కల్వకుర్తి అక్షిత న్యూస్:** వామపక్షాల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ వన్ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో విబిజీ రామ్ జీ పథకాన్ని తీసుకు రావటం వెనక పేదలను ఆర్థికంగా మరింత బలహీన పరచటానికి ఆ పథకానికి నిధులు తగ్గించివ్యవసాయ కూలీలను ఉపాధి హామీ పనులకు దూరం చేయటానికి చేసిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలలో ఇదొక భాగమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు కల్వకుర్తి మండలం లోని తర్నికల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలను పని ప్రదేశంలో కలిసి మాట్లాడినారు. వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా అమలు చేస్తూ సంవత్సరంలో రెండు వందల రోజులు పని కల్పించాలని రోజుకూలి 600 ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా 11 మందితో ఎన్నికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్ ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు జగన్ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి ఖాదర్ షరీఫ్, ఉపాధ్యక్షులు కే. నారమ్మ, సభ్యులు నవనీత, బాలయ్య,జ్యోతి ,కుసుమ ,మహేశ్వర్, ధనమ్మ మహేష్ ,సువర్ణ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# జడ్చర్ల విద్యుత్‌లో తొలగిపోనున్న ఓల్టేజీ సమస్యలు

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ సరఫరా మెరుగుదల, గృహ జ్యోతి పథకం కింద పేదలకు ఉచిత విద్యుత్, వ్యవసాయ గృహావసరాలకు కొత్త కనెక్షన్లు అందించడానికి ఇప్పటి వరకూ రూ.231.50 కోట్లను ఖర్చు చేసామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న జడ్చర్ల- తిమ్మాజీపేట 132 కేవీ డబుల్ సర్క్యూట్ లైన్ నిర్మాణాన్ని రూ.19.20 కోట్లతో ప్రస్తుతం పూర్తి చేయించామని దీంతో నియోజకవర్గంలో లో ఓల్టేజీ సమస్య పూర్తిగా తీరిపోతుందని వివరించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో విద్యుత్ సమస్యలను అధిగమించడానికి అవసరమైన అదనపు ట్రాన్స్ఫార్మర్లు, కొత్త లైన్ల ను ఏర్పాటు చేయడం జరుగుతోందని శనివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఇప్పటి వరకూ జడ్చర్ల నియోజకవర్గానికి భూత్పూర్-పాలకొండ-జడ్చర్ల-బాలానగర్ 132 కేవీ లైన్ ప్రధాన ఆధారంగా ఉండగా ఇది ప్రతి రోజూ ఓవర్ లోడ్ కావడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తలెత్తేవని, లో ఓల్టేజీ సమస్య కూడా అధికంగా ఉండేదని తెలిపారు. ఈ సమస్యను అధిగమించడానికి తిమ్మాజీపేట 220 కేవీ సబ్ స్టేషన్- జడ్చర్ల డబుల్ సర్క్యూట్ లైన్ గత ప్రభుత్వ హయాంలోనే మంజూరు చేసినా గడచిన ఐదేళ్లుగా ఈ లైన్ పనులు పూర్తి చేయకుండా పెండింగ్ లో ఫెట్టారని చెప్పారు. ఈ విషయం గురించి తాను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి 21 కి.మీ.ల తిమ్మాజీపేట-జడ్చర్ల-పోలేపల్లి సెజ్ వరకూ ఈ డబుల్ సర్క్యూట్ లైన్ పనులను పూర్తి చేయడంతో ప్రస్తుతం ఈ కొత్త లైన్ కూడా జడ్చర్ల నియోజకవర్గానికి అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ కొత్త లైన్ తో నియోజకవర్గంలోని లో ఓల్టేజ్ సమస్య పూర్తిగా తగ్గిపోతుందని, వేసవిలో కూడా అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా అందుబాటులో ఉంటుందని వివరించారు. కాగా నియోజకవర్గంలోని 182 గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీ పరిధిలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకూ రూ.38.88 కోట్ల వ్యయంతో కొత్తగా 1296 ట్రాన్స్ఫార్మర్లను సమకూర్చడం జరిగిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. రూ.32.21 కోట్లతో కొత్తగా 4602 వ్యవసాయ, 4076 గృహ  విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 40258 కుటుంబాలకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ ను అందిస్తుండగా దీని కోసం ప్రభుత్వం ఇప్పటి వరకూ రూ.24.19 కోట్లను సబ్సిడీ గా విడుదల చేసిందని వివరించారు. నియోజకవర్గానికి కొత్తగా 33 కేవీ సబ్ స్టేషన్లు 21 మంజూరు కాగా వీటి కోసం ప్రభుత్వం రూ.69.21 కోట్లను విడుదల చేసిందని చెప్పారు. అలాగే నవాబుపేటకు కొత్తగా మంజూరైన 132 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణానికి రూ.42 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నవాబుపేట మండలానికి మంజూరైన మూడు సబ్ స్టేషన్ల నిర్మాణ టెండర్లు ఖరారయ్యాయని,బాలానగర్ మండలానాకి మంజూరైన 4 సబ్ స్టేషన్లలో రెండు సబ్ స్టేషన్ల పనులు కొనసాగుతుండగా, మరో రెండు సబ్ స్టేషన్లు ప్రారంభోత్సవానికి సిద్ధమైయ్యాయని తెలిపారు. రాజాపూర్ మండలానికి మంజూరైన రెండు సబ్ స్టేషన్లలో ఒకదాని నిర్మాణం కొనసాగుతుండగా, మరొక దానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ జరుగుతోందన్నారు. జడ్చర్ల పట్టణానికి మంజూరైన 4 సబ్ స్టేషన్లలో రెండింటి పనులు జరుగుతుండగా, మరో రెండు సబ్ స్టేషన్ల టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. జడ్చర్ల రూరల్ మండలానికి మంజూరైన మూడు సబ్ స్టేషన్ల టెండర్ల ప్రక్రియ కొనసాగుతుండగా మిడ్జిల్ మండలానికి మంజూరు చేసిన 4 సబ్ స్టేషన్లలో ఒకటి ప్రారంభోత్సవానికి సిద్ధం కాగా మరో మూడు సబ్ స్టేషన్లు టెండర్ల దశలో ఉన్నాయని అనిరుధ్ రెడ్డి వివరించారు. ఇది కాకుండా 33 కేవీ, 11 కేవీ లైన్ల మెరుగుదల కోసం ప్రభుత్వం రూ.11.17 కోట్లను మంజూరు చేసిందన్నారు. మొత్తం మీద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జడ్చర్ల నియోజకవర్గంలో విద్యుత్ వెలుగుల కోసం ఇప్పటి వరకూ రూ.213.50 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని, ఇది పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధుల కంటే చాలా ఎక్కువ అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వివరించారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

## జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత



**జగిత్యాల, అక్షిత బ్యూరో:** జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిలయదనపు కలెక్టర్ ( రెవెన్యూ) బి.ఎస్. లత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పురాణిపేట జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.

అనంతరం  అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో సరైన వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.  పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆమె వెంట  జిల్లా విద్యాధికారి కె. రాము , తహసీల్దార్ రామ్మోహన్, సంబంధిత

# పాఠశాల అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్మన్ మెంగ్రే ఆకాశ్



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఆకాశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మున్సిపల్ చైర్మన్ ఆకాష్ ను శనివారం  పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల లో చదువుకొని మున్సిపల్ చైర్మన్ స్థాయిలో చదువుకున్న బడిలోనే సన్మానం పొందడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ వేసవి కాలంలోపే పాఠశాలలో తాగునీటి సమస్య తీర్చేందుకు బోర్వెల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల లో ఎటువంటి సమస్య ఉన్నప్పటికీ దాని పరిష్కారానికి శాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. గతంలో పాఠశాలలో విధులు నిర్వహించి పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు నాగరాణి, ఉమారాణి లను శాలువాతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ అనిత, ఉపాధ్యాయులు శ్రావణ్, గంగాధర్ రెడ్డి సన్మానించారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్







**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం పదవ తరగతి  పరీక్షలు ప్రారంభం కాగా  జిల్లా కేంద్రంలో ఎం .జి.రోడ్డులో నున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో  పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.  ఈ సందర్భంగా పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలైన తాగునీరు, ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో వెంటిలేషన్ తదితర  ఏర్పాట్లు ఉండాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తొలుత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ప్రశ్నా పత్రం డిస్ట్రిబ్యూషన్  తనిఖీ చేసి సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ వెంట డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్ ఉన్నారు .

## రోడ్డుకు అడ్డుగా బోర్డులు పెడితే కఠిన చర్యలు

**మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి**





**ఆలేరు/ అక్షిత న్యూస్:** రోడ్డుకు అడ్డుగా బోర్డులను పెడితే కఠిన చర్యలు ఉంటాయని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డుకు ఇరువైపుల షాపుల ముందు ఉన్న బోర్డులను పరిశిలించి వాహనదారులకు, పాదచారులకు, ట్రాఫిక్ కు అంతరాయంగా ఉన్న బోర్డులను తొలగించే కార్యక్రమాన్ని పరిశీలించారు అనంతరం మున్సిపాలిటీ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. షాపుల యజమానులు రోడ్డుకు అడ్డుగా ఎటువంటి బోర్డు పెట్టకుండా ఉండాలని మున్సిపల్ సిబ్బందికి సహకరించ వలసినదిగా తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో ఆలేరు మున్సిపాల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ బి జగన్ మోహన్, శానిటేషన్ సూపర్ వైజర్లు పి ప్రసాద్, ఏ శివ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ షాద్‌నగర్‌గా తీర్చిదిద్దుతా

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్‌నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పదో వార్డులోని జానమ్మ చెరువు అభివృద్ధి పనులకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**ఈద్గా పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జానంపేటలోని ఈద్గా వద్దా భక్తుల సౌకర్యం అర్ధం ఏర్పాట్లను పరిశీలించారు. రంజాన్ సందర్భంగా తీరుగా వద్ద అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు నడికుడా శ్రావణి, పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), దిలీప్, కొప్పునూరి ప్రవణ్, బచ్చలి నరేష్, గోపాల్, రాజు నాయక్, నేతలు జ్యుమద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, జీటి శ్రీనివాస్, మాధవులు యాదవ్, జయప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లు... పేదోడి ఆత్మగౌరవం

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చెస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో పార్నంది శ్రీలత శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల



ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి స్థానంలో అర్హులైన ఇతరులను ఎంపిక చేస్తామని ఆయన చెప్పారు. ప్రగతిలో ఉన్న ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరుపుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పోరండ్ల గ్రామ సర్పంచు అసోది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ పోరండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు చింతల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్,పోలు రాము, రమేశ్, జనార్దన్ రెడ్డి, బొజ్జ రవి, గడ్డం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సితార రెస్టారెంట్ ప్రారంభం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని సుభాష్ నగర్ లో నూతనంగా నెలకొల్పిన సితార రెస్టారెంట్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ యజమాని రొండ్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, నందికొండ తిరుపతిరెడ్డి ,కొమ్మెర మల్లారెడ్డి, భూతం నర్సయ్య, తూర్పాటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన హైందవ ధర్మ రక్షణ ఎజెండా లక్ష్యం

**ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై పోరాటమే జనసేన లక్ష్యం**

**జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో బేతి మహేందర్ రెడ్డి పిలుపు**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** తెలంగాణ ప్రజల గుండెల్లో నమ్మకాన్ని, యువతలో పోరాట స్ఫూర్తిని నింపి సమాజ మార్పుతో రాబోయే జమిలీ ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణయే ఎజెండాగా ముందుకు సాగుతామని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు. నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ దేవాలయం దగ్గర జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ 2014 సంవత్సరంలో మార్చ్ 14వ తేదీన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించడం జరిగిందని, ఎన్ని అవమానాలు, ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతూ నేడు జనసేన పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం, విశ్వాసం పెరిగిందని, దానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడ్డారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి అత్యంత సన్నిహితులుగా, దేశం హితం కోసం, సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం పార్టీ ఎజెండాగా తీసుకొని రాబోయే జమిలీ ఎన్నికలకు పార్టీని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ గారు పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ అభిమానులు, జాతీయవాదులు, హిందూత్వవాదులందరు పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీకి అండగా ఉండాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. మరి ముఖ్యంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పై పోరాటం చేస్తూ, అవినీతి అక్రమాల పై ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని పవన్ కళ్యాణ్ జన సైనికులకు సూచించారని, దానిలో భాగంగా కరీంనగర్ లో అభివృద్ధి మాటున జరిగిన, జరుగుతున్న అనేక అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతామని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు.

ఈ ఆవిర్భావం దినోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కాసర్ల మధుకర్ రెడ్డి, వొడ్నల రాజు, సాధు మధుసూదన్ రెడ్డి, వావిలాల రోహిత్ రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, బేతి సురేందర్, బేతి రాజశేఖర్ రెడ్డి, నలుమాచు శ్రీనివాస్ రెడ్డి, చందు, వావిలాల రామ్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీపాల్, ఉమ్మెంతుల మదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మబద్ధంగా దర్శనాలు చేయించడమే ధర్మకర్తలుగా మా బాధ్యత

**అడ్డదారిలో వస్తున్న వారిని అడ్డుకోవడం తప్పని మాకు తెలియలేదు**

**దర్శనాలే కాకుండా ఇంకా ఏదో ఆశిస్తున్న కొంతమంది దేవాలయ ప్రతిష్టను భంగం కలిగిస్తున్న వారిని దేవుడే చూస్తాడన్నారు**

**తాము ధర్మకర్తలము మాత్రమేనని ఇతర విషయాలు పరిష్కారం చేసేందుకు తమ వద్ద ఏ అధికారం లేదని స్పష్టం చేశారు**



**కాజీపేట,అక్షిత ప్రతినిధి:** ధర్మకర్తలు వారి విధులు ఏమిటో వారు చేయవలసిన సేవలు ఏమిటో కొత్తగా తెలుసుకోవలసిన అవసరం లేదని భక్తులకు సేవ చేసేందుకు ఎన్నుకోబడ్డామని అంతమాత్రాన ఎవరు బెదిరించిన భయపడి పోతామని కోవడం అవివేకం అని భద్రకాళి దేవస్థానం ధర్మకర్తలు అంటున్నారు.

అడ్డదారిలో వస్తున్న వ్యక్తిని అడ్డుకొని సక్రమంగా రావాలని చెప్పడం ఎలాంటి రాజకీయం అవుతుందో అర్థం కావడం లేదని తాను నాయకుడని తమకు తెలియదని భక్తులకు



ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూడదని మాత్రమే చెప్పామని గతంలో మాదిరిగా ఇష్టం వచ్చినట్లు సాధారణ భక్తులకు ఇబ్బందులు కలిగించిన మేము అడ్డదారిలోనే వస్తాము అని అనుకునే వారికి అది సరైన పద్ధతి కాదు అని చెప్పడం కొంతమంది విలేకరులకు ఇబ్బంది అనిపించింది.

ప్రత్యేక దర్శనం కోసం వస్తున్నటువంటి అనేకమంది మీడియా మిత్రులు ఎక్కడ కూడా ఇబ్బంది పడడం లేదు కానీ కొంతమంది దర్శనం మాత్రమే కాకుండా ఇంకేదో ఉద్దేశంతో ధర్మకర్తలను,సిబ్బందిని, అయ్యగార్లను దేవస్థానాన్ని ఇబ్బంది పెట్టాలనుకోవడం తద్వారా ఏ లబ్ది పొందుతారు తమకు అర్థం కావడం లేదని ధర్మకర్తలు స్పష్టం చేశారు.

ఒక 80 ఏళ్ల భక్తురాలు తాను నడవలేని స్థితిలో క్యూలో నిలబడలేక శుక్రవారం కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో రావడంతో వైసూరీత్యా వృద్ధురాలు గనక తనను ప్రత్యేక దర్శనం కోసం పంపించారే తప్ప ఆ వృద్ధురాలు ఎవరికి బంధువు కాదని కేవలం అమ్మవారి భక్తురాలు మాత్రమేనని ఆరోపణలు చేస్తున్న వారు గ్రహిస్తారని భావిస్తున్నాం.

గతంలో మాదిరిగా ఎవరు పడితే వారు హిస్టారీతిన సాధారణ భక్తులను లెక్కచేయకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తమ సేవలు తప్పకుండా వినియోగిస్తామని సాధారణ భక్తులకు ఆటంకాలు జరగకుండా చూడవలసిన బాధ్యతగా ధర్మకర్తలుగా తమపై ఉన్నదని స్వలాభం కోసం కొంతమంది బెదిరింపులకు పాల్పడి మేము సంఘాల నాయకులను మేము కులాల నాయకులము మేము రాజకీయ పార్టీల నాయకులను అని సాధారణ భక్తులకు ఇబ్బందులు కలిగించకుండా అమ్మవారి దృష్టిలో అందరూ భక్తులే కాబట్టి సంయమనం పాటించాలని మాత్రమే సూచిస్తున్నామని ఇందులో తమకు ఎలాంటి దురుద్దేశాలు లేవని స్పష్టం చేశారు.

ఇకపై దేవాలయాన్ని దేవాలయంగా చూడాలని అనవసరపు రాజకీయాలు చేయకుండా ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తమ పరిధిలో అయ్యే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తాము తప్ప బెదిరింపులకు భయపడడం దర్శనాలు మాత్రమే కాకుండా ఇంకేదో ఆశిస్తే తామేమీ చేయలేమని ధర్మకర్తలు స్పష్టం చేశారు.

గతంలో మాదిరిగా తాము రాజకీయాలు చేయడం లేదని భక్తులు మాత్రమే ఇక్కడ ప్రధానమైన వ్యక్తులని అలా కాదని మేము ప్రత్యేకమైన ఎవరైనా భావిస్తే ధర్మకర్తలుగా తామేమి చేయలేం అనే విషయాన్ని రచ్చ రచ్చ చేస్తున్న వ్యక్తులు గమనించాలని దీనివల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుందో కానీ సాధారణ భక్తులకు ఇబ్బందులు తలెత్తుతాయని విషయాన్ని వారు గమనించి భవిష్యత్తులో మంచికి సూచనలు చేస్తే బాగుంటుందని హితువు పలికారు.

ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్,తలుపునూరి వీరన్న,మూగ శ్రీనివాస్, పాలడుగుల ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**పరీక్ష రాయబోతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులు**

**వరంగల్, అక్షిత బ్యూరో:** మార్చి 14 నుండి తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు నేటి (మార్చి 14) నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,676 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగనున్నాయి. ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీతో ముగియనున్నాయి.






ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు 5,17,727 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరవుతున్నారు. వీరిలో 2,60,916 మంది బాలురు, 2,56,811 మంది బాలికలు ఉన్నారు. గతంలో ఉత్తీర్ణులు కాని 10,512 మంది విద్యార్థులు కూడా ఈసారి పరీక్షలు రాస్తున్నారు. అందులో 7,038 మంది బాలురు, 3,474 మంది బాలికలు ఉన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11,674 పాఠశాలలు ఉండగా, అందులో 6,386 ప్రభుత్వ పాఠశాలలు, 5,288 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. పరీక్షా కేంద్రాలలో 1,562 ప్రభుత్వ పాఠశాలలు, 1,094 ప్రైవేటు పాఠశాలలు కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. అధికారులు పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

కాగా ఉదయమే 8:30 కల్లా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిలబడి ఉన్నారు. చాలా పాఠశాలల్లో రోడ్లు ఇరుకుగ్గా ఉండటం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు వాహనాలు నిరుపేందుకు ఇబ్బందులు పడుతున్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద విద్యార్థులు వారి తల్లిదండ్రులు బారులుగా నిలబడడం వల్ల స్థానికులకు రాకపోగా ఇబ్బందులు కలుగుతున్నాయి భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు ఎదురుగా కాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.

## పరీక్ష రాసేందుకు వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

**విద్యార్థికి తీవ్ర గాయాలు**



**వలిగొండ/ అక్షిత న్యూస్:** కోటి ఆశలతో పదవ తరగతి పరీక్షలు రాయడానికి స్కూటీపై వెళ్తున్న విద్యార్థికి ఆటో ఢీకొని తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రెడ్లరేపాక గ్రామ శివారులో జరిగింది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పహిల్వాన్పూర్ గ్రామానికి చెందిన వనగంటి శివరాం శనివారం రోజున పదవ తరగతి పరీక్షలకు హాజరు కావడానికి తన స్కూటీపై వలిగొండ కు పరీక్ష సెంటర్ కు చేరుకోవడానికి రెడ్ల రేపాక మీదుగా వెళుతుండగా ఎదురుగా వచ్చిన ఆటో డీ కొట్టడంతో శివరాంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందించగా అంబులెన్స్ లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్






**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** నూతనంగా ఎన్నికైన బీసీ వర్గాలకు చెందిన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు మరియు కార్పొరేటర్లకు మహాత్మా జ్యోతిబా పూలే ఆత్మీయ సమ్మేళన మహోత్సవంను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బి

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, బీసీ సమాజం ఐక్యంగా ఉంటేనే మరింత ముందుకు సాగుతుందని, సమాజ అభివృద్ధి కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, కౌన్సిలర్లు మరియు కార్పొరేటర్లను ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంత కుమార్ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు, జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ , బీసీజీఎస్‌సీ నాయకులు బెక్కం జనార్ధన్, జలజ రమేష్, గౌడ్, మానేజ్మెంట్ పెద్దలు, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, శేఖర్, అనుపాటి ఆంజనేయులు ఇతర ప్రజా ప్రతినిధులు మరియు ఇతర బీసీ సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు నగదు పారితోషక బహుమతులు - ప్రకటించిన శేషంపల్లి నరసింహులు



**గద్వాల, అక్షిత న్యూస్:** మల్దకల్ మండలం కేంద్రంలో పదవ తరగతి పరీక్ష వ్రాస్తున్న ఆయా గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎప్పటి సంవత్సరం లాగానే నగదు పారితోషక బహుమతులను విద్యాప్రదాత శేషంపల్లి నరసింహులు ప్రకటించారు.మండల స్థాయిలో మార్కులు సాధించే విద్యార్థులకు మొదటి బహుమతి 10 వేలు, రెండవ బహుమతి 8 వేలు, మూడవ బహుమతి 5 వేల రూపాయల ను ఇస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా మాట్లాడుతూ. చదువు ద్వారానే సమాజం మారుతుందని కాబట్టి కనిపెంచిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యా బోధన చేసిన ఉపాధ్యాయుల భోదనను గౌరవించి ప్రతి విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. సమాజంలో ఎన్ని ఆస్తులు కూడా పెట్టుకున్నా కానీ చదువు లేకపోతే మనుషులకు విలువ ఉండదని అన్నారు. చదువు ద్వారానే సమాజం మారుతుందని అన్నారు. కాబట్టి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## రంజాన్ ఎన్నో మంచి గుణాలను నేర్పుతుంది

**విశ్వశాంతిలో ముందస్తు రంజాన్ వేడుకలు**

**సర్వ మతాలను గౌరవించాలి**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ముస్లింలకు ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం క్రమశిక్షణ , దయ, సహనం , సేవాభావం, స్వీయనియంత్రణ వంటి ఎన్నో మంచి గుణాలను పెంపొందిస్తుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.విశ్వశాంతి లో శనివారం రంజాన్ విశిష్టను తెలిపేలా ముందస్తు రంజాన్ (ఈద్ ఉల్ ఫితర్) వేడుకలు నిర్వహించారు. పేదవారికి దానం అలవరించేందుకు "జకాత్" కార్యక్రమం చేశారు. ఐక్యతను పెంచేందుకు "ఇఫ్తార్ విందు" నిర్వహించారు. సర్వమత శ్రేయస్సుకోసం నమాజ్ నిర్వహించారు.రంజాన్ ప్రాధాన్యతను తెలిపే నృత్యాలు చేశారు. ఆనందం , ఆహ్లాదం పంచేందుకు "మెహంది" నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలిపారు.

**అన్ని మతాలను గౌరవించాలి**

ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ... అన్ని మతాలను గౌరవిస్తూ, మతసామరస్యం పాటించాలని సూచించారు. రంజాన్ మనకు సోదరభావం, సమానత్వం, ప్రేమ, దయ, శాంతి వంటి విలువలు పెంపొందిస్తుందన్నారు. ఉపవాసం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం అలవడుతుంది అన్నారు. దేవునికి దగ్గర కావటానికి, ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రార్థనలు దోహద పడతాయన్నారు. విద్యార్దులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ చాంబర్లో శనివారం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం విడుదల చేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గణేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలపై ఆసక్తి కలిగిన బాలబాలికలు మండల,





జిల్లా స్థాయిలో నిర్వహించే శారీరక పరీక్షల్లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లా నుండి అత్యధిక మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.

మండల స్థాయిలో శారీరక పరీక్షలు ఈ నెల 13 నుండి 17 వరకు, జిల్లా స్థాయిలో మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 01 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించినవారు అయి ఉండాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఎఓ అనురాధ, డీసీఓ నీరజ, డివైడబ్ల్యూఓ అనిల్, ఆర్టీవోలు సుమ, ఉమారాణి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని






**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న "రంజాన్ తోఫా" కిట్స్‌ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కాజీపేట 63 వ డివిజన్ పరిధిలోని జామ మస్జిద్,హనుమకొండ 53వ డివిజన్ పరిధిలోని నయిం నగర్ మస్జీద్ ఏ నూర్ మస్జిద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా కిట్స్ అందజేశారు.

నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1700 మంది లబ్ధిదారులకు ఈ కిట్స్ అందనున్నట్లు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని అన్నారు.రంజన్ మాసంలో నియోజకవర్గంలో ఏడు ప్రధాన మస్జిద్ లకు ఒక లక్ష మంజూరు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పార్టీ నాయకులు, అధికారులు,ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్స్,అండర్ డ్రైనేజీ, కాల్వట్స్, విద్యుత్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్





**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** ఈ రోజు 99 రోజుల కార్యక్రమం -- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా సందర్భంగా 11వ డివిజన్‌లలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు,అండర్ డ్రైనేజీ,విద్యుత్ సమస్యలు,నీటి సమస్యల పనులను పరిశీలించిన మహబూబ్ నగర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి ఈ సందర్భంగా 11వ డివిజన్‌లలోని పాలిటెక్నిక్ ఏరియా,ఇప్పలోళ్ళ కాలనీ,గొల్ల బాండ తాండ సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీలు, విద్యుత్ సమస్యలు,నీటి సరఫరా సమస్యలు ప్రధాన సమస్యలు ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని, సంబంధిత అధికారులతో త్వరగా పరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.అనంతరం ఇప్పలోళ్ళ కాలనీలో నూతనంగా వేసిన బోరు ని ప్రారంభించి హోటల్ చందు గారి అన్న కూతురు ప్రథనం కార్యక్రమంలో పాల్గొని వధువు ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో 29 వార్డ్ కార్పొరేటర్ ఆయిశ సిద్దిఖా ముజీబ్ , 30 వార్డ్ +. లక్ష్మీదేవి గిరి గౌడ్ ,ూజు నుస్రత్ , బుచ్చన్న, శ్రీనివాసులు, జి శ్రీనివాస్ గౌడ్ జగదీష్ యాదవ్ ఎం శ్రీనివాసులు అన్వర్ ఖాన్ మధుసూదన్ రెడ్డి మునీర్, మహేష్ నాయక్ రాజు నాయక్, బాలు నాయక్,వైశ్య నాయక్ రామ్ నాయక్ తిరుపతయ్య గౌడ్ ఇప్పటి రాజు మరియు పాలిటెక్ని ఏరియా పెద్దలు, తాండ పెద్దలు ఇప్పల్లో కాలనీ వాసులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.